క్లుప్తంగా

మంత్రి హరీశ్‌రావును కలిసిన మర్కూక్ నాయకులు



మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మర్కూక్ కర్ణాకర్‌రెడ్డి

గజ్వేల్: ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్‌రావును సోమవారం హైదరాబాద్‌లో మర్కూక్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి కలిశారు. శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టడానికి వెళ్తున్న సందర్భంలో మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మంత్రిని కలిశారు.

బడి బయట టీచర్‌కు మెమో

సాక్షి ఎఫెక్ట్..

హుస్నాబాద్‌రూరల్: బడిలో పిల్లలు.. బయట టీచర్లు.. సాక్షి కథనానికి స్పందించిన అధికారులు గైర్హాజరైన ఉపాధ్యాయుడు అనంతస్వామికి మెమో ఇచ్చినట్లు ఎంఈఓ దేశిరెడ్డి సోమవారం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విధులకు హాజరుకాకుండా సొంత పనులపై బడి బయట తిరగడంతో దీనిపై పిల్లల తల్లిదండ్రులు అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయింది. సాక్షిలో 4న ఆధారాలతో ప్రచురితమైన కథనంపై విద్యాధికారులు చర్యలు చేపట్టడంతో ఉపాధ్యాయులు ఉదయమే పాఠశాలలకు వెళ్తున్నారు.

విద్యార్థుల స్వయం పాలన



స్వయం పాలనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. సాయంత్రం జరిగిన సమావేశంలో బోధనలో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఉప్పల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, పంకజ, కవిత, రజిత, నవ్య, రేణుక పాల్గొన్నారు.

కరాటేలో బెజ్జంకి విద్యార్థులకు గోల్డ్ మెడల్



సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా ట్రోఫీ అందుకుంటున్న కోచ్ శ్రీనివాస్

బెజ్జంకి(సిద్దిపేట): హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి జరిగిన సీఎం కేసీఆర్ మెగా కరాటే కప్ 2023లో బెజ్జంకి కరాటే మాస్టర్ దేవులపెల్లి శ్రీనివాస్‌తో పాటు ఆయన వద్ద శిక్షణ పొందుతున్న నలుగురు విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్‌లను సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా అందుకున్నట్లు కోచ్ శ్రీనివాస్ తెలిపారు. తన వద్ద శిక్షణ పొందుతున్న వేమని, అరున్, సాయికృష్ణారావు, గణేష్‌లు ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్‌లు సాధించినందుకు సోమవారం ఆయన బెజ్జంకిలో అభినందించారు.

జాతీయ అవార్డుకు ఉత్తమ పారిశ్రామికవేత్త ఎంపిక

హుస్నాబాద్: శక్తి డెయిరీ టెక్నికల్ డైరెక్టర్ జనగామ రాజేందర్‌రావును ఉత్తమ పారిశ్రామికవేత్త జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ సోమవారం తెలిపారు. హైదరాబాద్ జాతీయ కార్యాలయంలో రాజేందర్‌రావుకు ఎంపిక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ.. రాజేందర్‌రావు 22 సంవత్సరాలుగా వివిధ డెయిరీల్లో పనిచేస్తూ పాడి రైతుల సంక్షేమ కోసం కృషి చేశాడని కొనియాడారు. మార్చి 12న తిరుపతిలో జరిగే దక్షిణ భారత బహుజన రచయితల సదస్సులో ఈ అవార్డును బహుకరిస్తామని రాధాకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన బడ్జెట్'

గజ్వేల్‌రూరల్: అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని, సమ్మిళిత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ కేటాయింపులు జరిపినట్లు గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్‌లో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా రూ.2.90లక్షల కోట్ల బడ్జెట్‌ను మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో ప్రవేశపెట్టడం గర్వకారణమన్నారు. దళిత బంధుతో పాటు గిరిజన, మైనార్టీల సంక్షేమానికి కేటాయింపులు జరిపారన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అంధత్వ నివారణే లక్ష్యం

కంటి వెలుగు శిబిరాలను పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, తదితరులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ కమీషనర్ రవీందర్ రెడ్డి, సూడా డైరెక్టర్ మచ్చవేణుగోపాల్‌రెడ్డిలు అన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని 3వ వార్డులో కంటి వెలుగు కేంద్రాన్ని కమిషనర్ రవీందర్‌రెడ్డి, సూడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కొత్త బస్టాండ్ నుంచి కరీంనగర్ (రాజీవ్ రహదారి) రోడ్డు వరకు నిర్మిస్తున్న రెండు వరుసల తారు రోడ్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హుస్నాబాద్: ప్రజలు కంటి చూపుపై నిర్లక్ష్యం వహించకుండా పరీక్షలు నిర్వహించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. సోమవారం పట్టణంలోని 14వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్ భూక్య సరోజన, వైద్యాధికారులు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని వంగపల్లి గ్రామంలో కంటి వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగి భాగ్యలక్ష్మిశ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని నందారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ మాలోతు లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భూక్య మంగ, సర్పంచ్ లింగాల ఎల్లయ్య, ఎంపీటీసీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ కొట్టే శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాలోతు భీలునాయక్, వైద్యాధికారి గౌతమి, ఏఎన్‌ఎం జ్యోతిరాణి, మంజులతో పాటు ఆశవర్కర్లు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కొమురవెల్లి(సిద్దిపేట): కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని డీఎల్‌పీఓ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొమురవెల్లి గ్రామంలో ఈనెల 24వరకు కొనసాగుతుందని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లత, ఎంపీవో మంజుల, పంచాయతీ కార్యదర్శి లోకేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని ఐవోసీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి పరిశీలించారు. కార్యక్రమంలో కమీషనర్ విద్యాధర్, వైస్‌చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

మహిళా కళాశాలలో..

సిద్దిపేటఎడ్యుకేషన్: సిద్దిపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించారు. డబ్ల్యూఈసీ, ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థినులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కంటి సమస్యలు లేకుండా చూసుకుంటే చదువులో ముందుంటారని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సీతారాములు, అధ్యాపకులు డాక్టర్ స్రవంతి, డాక్టర్ సువర్ణాదేవి, జ్యోతి, కిషోర్, హరిప్రసాద్, స్వప్న, కమలాకర్, తిరుపతి, కర్ణాకర్, నరేశ్, సంతోష్, జయశ్రీ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత



గజ్వేల్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం



5కే రన్‌ను ప్రారంభిస్తున్న సీఐ కిరణ్

అక్కన్నపేట(హుస్నాబాద్): క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్ అన్నారు. అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామంలో సోమవారం 5కే రన్నింగ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ హాజరై పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్ని ఒత్తిడులున్నా ఉదయం గంటపాటు ప్రతివ్యక్తి తన ఆరోగ్యం కోసం సమయం కేటాయిస్తే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ క్రమంలోనే ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి 2కే, 5కే రన్నింగ్‌లను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జిల్లెల అశోక్‌రెడ్డి, చాపగానీతండా సర్పంచ్ భానోతు లక్ష్మీవీరన్న, ఎంపీటీసీ సుదేష్ణ, ఎస్సై తాండ్ర వివేక్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు కొడముంజ బాల్‌రాజు, భూక్య తిరుపతినాయక్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



వర్గల్ సమావేశంలో మాట్లాడుతున్న నందన్‌గౌడ్

వర్గల్(గజ్వేల్): రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పూదరి నందన్‌గౌడ్ అన్నారు. సోమవారం వర్గల్ మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్‌హాల్‌లో మండల అధ్యక్షుడు శ్రీరాంశ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో పార్టీ నాయకులు బుర్ర మహేష్, ఎల్కంటి సురేష్, పాండుగౌడ్, దార యాదగిరి, మఠం మహిపాల్‌యాదవ్, రవీందర్‌గౌడ్, కాయిత రాజు, శేకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): దుబ్బాక నియోజకవర్గంలో బీజేపీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని దుబ్బాక బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎన్ చారి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలో బీజేపీ మండ అధ్యక్షుడు ఎల్ముల దేవరాజు అధ్యక్షతన సోమవారం మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 14 నుండి ప్రారంభమయ్యే శక్తి కేంద్రాల వారీగా జరిగే స్ట్రీట్ కార్నర్ సభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రోశయ్య, జిల్లా కార్యదర్శి మల్లన్నగారి భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శులు అమర్, యాదగిరి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, స్వామి, అరుణ్, నందు, లింగం, రాములు, శ్రీనివాస్, భాస్కర్, నవీన్, సంజీవ్, కుమార్ పాల్గొన్నారు.

మైనార్టీ బాలుర పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ పట్టణంలోని మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్‌లో చేరే విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ తెలిపారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. 2023–24 విద్యా సంవత్సరంలో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం(ఎంపీసీ, బైపీసీ) కోర్సుల్లో చేరేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఈస్ట్ వైల్ మెదక్ జిల్లా విజిలెన్స్ అధికారులు గౌసొద్దీన్, ప్రభువరులు మక్తమాసాన్‌పల్లి, నెంటూరు, మహ్మద్‌నగర్(కానగుడిసె)లలో పర్యటించి మైనార్టీ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన తదితర అంశాలపై ఇమామ్‌లకు వివరించారు. మైనార్టీ పాఠశాలలో విద్యార్థులు చేరేలా చొరవ చూపాలని అవగాహన కల్పించారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 15వ తేదీలోగా పట్టణంలోని తూప్రాన్ రోడ్డు మార్గంలోని బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత అవసరం

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ పాతూరి గణేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేటలో జరుగుతున్న కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే ఊరుకునేదిలేదన్నారు. నిర్లక్ష్యం చేయకుండా పనులు చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాలకృష్ణగౌడ్ ఉన్నారు.

సమస్యలు త్వరగా పరిష్కరించాలి



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ రవీందర్‌రెడ్డి

సిద్దిపేటజోన్: మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రధానంగా రెవెన్యూ విభాగంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తులు వచ్చాయి. త్వరగా సమస్యలు పరిష్కరించాలని ఆయా అధికారులకు కమిషనర్ సిఫారసు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గోదావరి జలాలకు పూజలు



పూజలు చేస్తున్న అర్చకులు

దుబ్బాకటౌన్: కూడవెల్లి వాగులోకి మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ నుంచి గోదావరి జలాలు వదలడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. వాగు వద్ద పూజారులు గంగ హారతి ఇచ్చి, పార్వతీ రామలింగేశ్వర ఆలయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమం చేపట్టారు.

సంక్షిప్త వార్తలు

◆ సీసీరోడ్డు పనులు ప్రారంభం

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఎంపీపీ సుగుణ, సర్పంచ్ లతతో కలిసి ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో మంజూరైన రూ.10లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు సోమవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో రైతుబంధు మండల కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజిరెడ్డి, పీఆర్ ఏఈ తిరుపతిరెడ్డి, నాయకులు సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ సస్యరక్షణతో తెగుళ్ల నివారణ

చిన్నకోడూరు(సిద్దిపేట): రైతులు వరి సాగులో సస్యరక్షణ చర్యలు పాటిస్తే తెగుళ్లను నివారించవచ్చని మండల వ్యవసాయ అధికారి జయంత్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించి వరి పంటలను పరిశీలించారు. వరిలో కాండం తొలిచే పురుగు ఉధృతి తెలుసుకునేందుకు లింగాకర్షక బుట్టలు వాడాలని సూచించారు. కాండం తొలిచే పురుగు, మొగిపురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు తగు జాగ్రత్తలు, సూచనలు చేశారు. ఆయన వెంట ఏఈఓలు, రైతులు ఉన్నారు.

◆ మిరుదొడ్డి మండలానికి ఆర్టీసీ బస్సు సర్వీసు

సిద్దిపేటకమాన్: మిరుదొడ్డి మండలంలోని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసు సేవలు నేటి నుంచి అందుబాటులోకి రానున్నాయని సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో భాగంగా మిరుదొడ్డి మండలానికి చెందిన ప్రజాప్రతినిధుల కోరిక మేరకు మండలంలోని మల్లుపల్లి, రుద్రారం, ఖాజీపూర్ వరకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం బస్సు సేవలు అందుబాటులో ఉంటాయని డీఎం పేర్కొన్నారు.

◆ చేర్యాల సీఐపై సస్పెన్షన్ వేటు

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మంచినీళ్ల శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఆయనను సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ శ్వేత ఉత్తర్వులు జారీ చేసింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకే ఆయనపై వేటు పడినట్లు సమాచారం. జిల్లాలో సంచలనం సృష్టించిన చేర్యాల జెడ్పీటీసీ శెట్టి మల్లేశం హత్య జరిగినరోజు స్థానికంగా లేకపోవడం, ఘటనా స్థలానికి ఆలస్యంగా వెళ్లడం మెమో జారీ చేసినా.. పద్ధతి మార్చుకోని సీఐ గత నెలలో ఎలాంటి అనుమతి లేకుండా వేరే ప్రాంతానికి వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదానికి గురికావడం ఇలా పలు కారణాలు ఆయనపై వేటు పడేందుకు దారి తీశాయని చెప్పవచ్చు.

◆ విద్యారంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం'

గజ్వేల్‌రూరల్: విద్యారంగాన్ని నిధులను కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని ఏఐఎస్ఎఫ్(అఖిల భారత విద్యార్థి సమాఖ్య) గజ్వేల్ డివిజన్ నాయకులు వంశీ అన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేవలం 6.57శాతం మాత్రమే నిధులను కేటాయించడమే ఇందుకు నిదర్శనమన్నారు. గతేడాది 7.30శాతం నిధులను కేటాయించిన ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో మరింతగా తగ్గించడం సరైంది కాదన్నారు. విద్యార్థుల ఆత్మబలిదానాలతో పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో విద్యారంగానికి తక్కువ నిధులను కేటాయించడం సరికాదని, మన ఊరు–మన బడి పథకం నిధుల మాటేలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్‌లో 30శాతం నిధులను విద్యారంగానికి కేటాయిస్తూ సవరణలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు.

జానపద కళాకారులకు అవార్డులు



అవార్డు అందుకుంటున్న దాసు

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని అయినాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుడు పిన్నింటి దాసు తెలంగాణ రాష్ట్ర కళాకారుల ఆధ్వర్యంలో 2023 సంవత్సరానికి గాను నంది అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రజా గాయకులు గద్దర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నంది అవార్డు అందుకున్న దాసును జెడ్పీటీసీ సిద్దప్ప, ఎంపీపీ కీర్తన, కొమురవెల్లి ఆలయ చైర్మన్ భిక్షపతి అభినందించారు.

దుబ్బాకరూరల్: మండలంలోని రాజక్కపేట గ్రామానికి చెందిన చవిటి భిక్షపతి సిద్దిపేట జిల్లా నుంచి నంది అవార్డు అందుకున్నారు. విమలక్క, దరువు అంజన్న, నేర్నాల కిషోర్, చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన సమయంలో తన ఆటపాటలతో ప్రజలను చైతన్య పరచడంపై అవార్డును అందుకున్నట్లు తెలిపారు.

దుబ్బాకటౌన్: ప్రజాకవి, రచయిత, ప్రముఖ గాయకుడు రాయపోల్‌కు చెందిన దరువు అంజన్నకు ఉత్తమ నంది అవార్డు వరించింది.ఈ అవార్డును ప్రజా గాయని విమలక్క, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అంజన్నను గాయకులు, కవులు ఏపూరి సోమన్న, ప్రజాకవి బైరాగి, నేర్నాల కిశోర్, గిద్దె రాంనర్సయ్య, మానుకోట ప్రసాద్, సందీప్, దేవేందర్, వెన్నెల, యాకూబ్, రాజులు అభినందించారు.

ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడం బాధాకరం

టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య



బ్యాంకు ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

సిద్దిపేటకమాన్: దేశానికి మూల స్తంభాలైన బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడం బాధాకరమని టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పొన్నాల లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. కేంద్రం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో సామాన్యుడికి భారంగా మారిందన్నారు. జాతీయ బ్యాంకుల బలవంతపు పెట్టుబడులపై పార్లమెంట్‌లో చర్చించి పెట్టుబడి పెట్టిన ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గంప మహేందర్, బొమ్మల యాదగిరి, చంద్రం, యాదగిరి, అత్తు ఇమామ్, లక్ష్మి, ఆంక్షారెడ్డి, అంజయ్య, మల్లారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, మమతారెడ్డి, అజ్జుయాదవ్, శ్రీను, గణేష్, భిక్షపతి, రాములు, శంకర్, జాకిర్, నాయకులు పాల్గొన్నారు.

'ధరలను అదుపు చేయడంలో విఫలం'

కొండపాక(గజ్వేల్): పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. మండల పరిధిలోని దర్గా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా ప్రజల ఆశీర్వాదం అవసరమన్నారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి, మండల అధ్యక్షులు లింగారావు, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రణవీరెడ్డి, నాయకులు మహేందర్, మల్లేశం, మల్లారెడ్డి,సంతోష్, శ్రీనివాస్, కొమ్ము మల్లికార్జున్, పర్శరాములు, నర్సింగరావు, యాదగిరి,నాగరాజు, కరుణాకర్‌రెడ్డి, నరేష్, మహేశ్, భానుప్రకాశ్, కనుకమల్లు, ప్రభాస్, సలీం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం

బెజ్జంకి(సిద్దిపేట): ప్రజా సంక్షేమం కోసం కృషి చేసేది కాంగ్రెస్ పార్టీ అని కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మాకొండూర్ ఇన్‌చార్జి డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమం రెండో విడతను మండలంలోని గుండారంలో సోమవారం ఆయన ప్రారంభించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఇంటింటికీ వెళ్లి గతంలో కాంగ్రెస్ చేపట్టిన పనులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన ధరణితో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, గ్రామ అధ్యక్షుడు పోచయ్య, కృష్ణ, రాములు, ప్రభాకర్, శ్రావణ్, ప్రవీణ్, నాగరాజు, రవి, డీవీ రావు, శ్రీనివాస్, రాజు, రాజేందర్ పాల్గొన్నారు.

దుబ్బాకరూరల్: మండలంలోని పోతారెడ్డిపేట, తాళ్లపల్లి, తిమ్మాపూర్, పద్మనాభునిపల్లి గ్రామాల్లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు శ్రావణ్‌కుమార్‌రెడ్డి సోమవారం హాథ్ సే హాథ్ జోడోయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమలాకర్, సంజీవరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ కరుణాకర్

చేర్యాల(సిద్దిపేట): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ కరుణాకర్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, అందులో భాగంగానే పల్లె ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాలను అద్భుతంగా తీర్చిదిద్దుతుందన్నారు. మండలంలోని గ్రామాల్లో అంతర్గత సీసీరోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రూ.2కోట్ల 90లక్షల నిధులు ఈజీఎస్ ద్వారా మంజూరు చేయించినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు మండల ప్రజాపరిషత్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బాల్‌రాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, మండల అధ్యక్షుడు మల్లేశం, నాయకులు పాల్గొన్నారు.


అర్హులకు 'డబుల్' ఇళ్లను కేటాయించాలి



ధర్నా చేస్తున్న బీజేపీ, బీజేవైఎం నాయకులు

గజ్వేల్‌రూరల్: అర్హులైన లబ్ధిదారులకే డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించాలని బీజేపీ, బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం గజ్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. అనంతరం బీజేపీ నియోజకవర్గ కోకన్వీనర్ బండారు మహేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్ యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌లు మాట్లాడుతూ.. ఏళ్లుగా నిరుపేదలు సొంతింటి కోసం ఎదురు చూస్తుండగా అనర్హులకు కేటాయించడం సరికాదన్నారు. అర్హులైన లబ్ధిదారులకు అండగా బీజేపీ ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. అధికారులు మరోసారి సర్వే చేపట్టి అర్హులైన నిరుపేదలకే ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. బీజేపీ, బీజేవైఎం నాయకులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్



విద్యార్థులు తయారు చేసిన ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి

కొండపాక(గజ్వేల్): జింక్ శాతం ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడంతో అనారోగ్యాలకు గురవుతామని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌లో ఆహారం ప్రాముఖ్యతలను, సంతులిత ఆహారం, గుడ్ ఫుడ్, జింక్ తక్కువగా ఉండే ఆహారంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు సమయానికి ఆహారం తీసుకోవడంతో మెదడు చురుకుగా పని చేస్తుందన్నారు. విద్యార్థులు ఇంటి వద్ద తయారు చేసుకొని వచ్చిన ఆహార పదార్థాలను ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్‌లలో ప్రదర్శించారు. విద్యార్థులను గైడ్ చేసిన ఉపాధ్యాయులు రామచంద్రం, బృందాన్ని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, రామచంద్రం, సీఆర్పీ సంతోష్ పాల్గొన్నారు.